కర్నూలు | నంద్యాల
వార్త
30 జూలై 2025 బుధవారం పేజీలు 4

# కొండపేటలో మసీదు రూమ్ లను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**: మంత్రి బీసీ కి అపూర్వ స్వాగతం పలికిన మైనారిటీ నాయకులు**



బనగానపల్లె రూరల్, జూలై 29, ప్రభాతవార్త:బనగానపల్లె పట్టణంలోని స్థానిక కొండపేట ఏక్ కమాన్ మసీదులో తమ సొంత నిధులు రూ. 10 లక్షలు వెచ్చించి నూతనంగా ఏర్పాటు చేసిన మసీద్ రూమ్ లను చిన్నారులతో కలిసి మంగళవారం సాయంకాలం రాష్ట్ర రోడ్లు,భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి స్థానిక మైనారిటీ నాయకులు టిప్ టాప్ కలాం,ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి, మసీదు రూమ్ ల నిర్మాణాన్ని తమ సొంత నిధులతో చేపట్టినందుకు మైనారిటీ సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా తాగునీరు, విద్యుత్ సమస్యలను స్థానిక ప్రజలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. స్థానికంగా ఆయా ప్రజలు లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మైనారిటీ నాయకులు టిప్ టాప్ కలాం, అల్తాఫ్,కరాటే బాషా, ఫిదా,హాజీ, జలీస్,అడ్వకేట్ రఫీ, నియాజీ, చెరువుపల్లె శరత్ బాబు, ఎర్రబోలు శరత్ కుమార్ రెడ్డి, టీ.ఎస్.ఆర్. రెడ్డి, మాబాషా, హుస్సేన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి..

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, జూలై 29, ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చేసే కార్యక్రమం అయినప్పటికీ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణను అత్యంత జాగ్రత్తగా చేయాల్సి ఉంటుందని తెలిపారు. షామియానా, ఆహ్వాన పత్రికల ముద్రణ తదితర ఏర్పాట్లతో పాటు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లను చూసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని కర్నూలు ఆర్డీవో ను ఆదేశించారు. కర్నూలు ఆర్డీఓ తో సమన్వయం చేసుకొని కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కర్నూలు రూరల్, అర్బన్, కల్లూరు తహసిల్దార్ లను ఆదేశించారు.. అన్ని శాఖల నుండి ప్రభుత్వ పథకాల వివరాలను తీసుకొని ప్రసంగం తయారు చేయాలని, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఏర్పాట్లను చూసుకోవాలని సమాచార శాఖ అధికారిని ఆదేశించారు.. ఎక్కువ సేపు పిల్లలు ఎండలో నిలబడకుండా 45 నిమిషాలలోపు సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు.. జాతీయ పతాకా విష్కరణ, పరేడ్ నిర్వహణకు పోలీస్ శాఖ ఏర్పాట్లను చేయాల న్నారు.. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రియల్..దగా..!

- వెంచర్లుగా మారుతున్న పంట భూములు
- వ్యవసాయ భూమిలో రాళ్లు పాతి ప్లాట్లు
- జిల్లాలో రియల్టర్ల మాయాజాలం
- భారీగా అనుమతులు లేని వెంచర్లు
- యథేచ్ఛగా అక్రమ వ్యాపారం
- ప్రభుత్వ రాబడికి భారీగా గండి
- కొనుగోలుదారులపైనా భారం
- మామూళ్ల మత్తులో అధికారులు
- అక్రమాలపై దృష్టిసారించాలంటున్న ప్రజలు



**అంతా వారి ఇష్టారాజ్యం.. అనుమతి ఉండదు, కన్వర్షన్ చేయరు.. ఏకంగా అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను కూడా వెంచర్లుగా మార్చేసి అమ్మేస్తున్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ వ్యాపారం కొంతమేర ఊపందుకుంది. పట్టణాలు, వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మండల కేంద్రాల్లో వెంచర్లు జోరుగా వెలుస్తు న్నాయి. అయితే ఎక్కడా నిబంధనలు పాటించడం లేదు. కొన్నిచోట్ల వ్యవసాయ భూమిలో రాళ్లు పాతి ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారు. మరికొన్నిచోట్ల అసలు ప్లాట్లు కూడా వేయకుండానే కాగితాల్లో చూపించి విక్రయిస్తున్నారు.అనుమతులు లేని వెంచర్లలో స్థలం కొన్నవారు తర్వాత ఇబ్బందిపడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తిచూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. భారీ మొత్తంలో అమ్యామ్యాలు అందడమే ఇందుకు కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

**కర్నూలు జూలై 29,ప్రభాతవార్త ప్రతినిధి:**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో రియల్ ఎస్టేట్ అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. అధికార యంత్రాంగం మూమూళ్ల మత్తులో జోగుతోంది. దీంతో రియల్ వ్యాపారులు యథేచ్ఛగా అనుమతులు లేని లేఅవుట్లు వేసి అమ్ముకుంటున్నారు. దీంతో ప్రభుత్వ రాబడికి భారీగా గండిపడటమే కాక కొనుగోలు చేసిన వ్యక్తులు భవిష్యత్లో నిర్మాణాల కోసం అధిక రుసుంలు ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తోంది. మరోవైపు నిబంధనలు పాటించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేసి అమ్మకాలు సాగించడం వల్ల తదనంతర కాలంలో ఆయా లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలు వెచ్చించాల్సి వచ్చి సంబంధిత స్థానిక సంస్థలపై ఆర్థిక భారం పడుతోంది.

**నిబంధనలు తూచ్..!**

జిల్లాలో ఒకప్పుడు జోరుగా సాగిన రియల్ ఎస్టేట్ వ్యాపారం గత ప్రభుత్వ ఐదేళ్ళ కాలంలో కొంత తిరోగమనంలో ఉన్నప్పటికీ తిరిగి ఏడాది కాలంగా కొంత మేర ముందుకు సాగుతోంది. ఈక్రమంలో పలు పట్టణాలు, మండల కేంద్రాల్లో ఈ వ్యాపారం నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోంది. వ్యవసాయ భూమిని ఇళ్ల ప్లాట్లుగా అమ్మకాలు చేసే వ్యక్తులు విధిగా ఆ భూమికి నిర్దేశిత రుసుం చెల్లించి రెవెన్యూ అధికారుల నుంచి భూమార్పిడి అనుమతి పొందాలి. అనంతరం పట్టణాల్లో టౌన్ ప్లానింగ్ , గ్రామాల్లో అయితే డీటీసీపీ అనుమతితో లేఅవుట్లు వేయాలి. వాటిలో రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ సౌకర్యం వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పనతో పాటు పార్కులు, పాఠశాలలు, ఇతర సామూహిక అవసరాలకు భూమిని కేటాయించి దాన్ని సంబంధిత మున్సిపాలిటీకి రిజిస్టర్ చేయాలి. పట్టణ ప్రాంతాల్లో అయితే మొత్తం లేఅవుట్లో 42శాతం భూమి రోడ్లు, ఇతర సామాజిక అవసరాలకు కేటాయించి మిగిలిన 58 శాతం భూమిలోనే ప్లాట్లు వేసి అమ్ముకోవాలి. అయితే జిల్లాలో ఎక్కడ ఈ నిబంధనలు పాటించకుండా ఏకంగా ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో సైతం లేఅవుట్లు వేసి అమ్మకాలు చేస్తున్నారు.

**ప్లాట్లు వేయకుండానే విక్రయాలు..!**

కొన్ని ప్రాంతంలో అయితే వ్యవసాయ భూమిలో రాళ్ల వేసి ప్లాట్లు కేటాయించి అమ్మకాలు చేస్తుండగా మరి కొన్నిచోట్ల అసలు ప్లాట్లు కూడా వేయకుండానే అమ్మేస్తున్నారు. ఇలాంటి లేఅవుట్లు జిల్లాలో ప్రధాన పట్టణాలు, మండల..

• వివరాలు 2లో

# జుర్రేరు వాగు సమీపంలో డ్రైనేజీ నిర్మాణ పనులను.. పరిశీలించిన మంత్రి బీసీ

**బనగానపల్లె రూరల్, జూలై 29, ప్రభాతవార్త:**

నేడు బనగానపల్లె పట్టణంలో జుర్రేరు వాగు సమీపంలో గల బంగారమ్మ తోట దగ్గర నిర్మిస్తోన్న డ్రైనేజీ నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు,మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు బంగారమ్మ తోట దగ్గర డ్రైనేజీ అభివృద్ధి పనులను అధికారులుతో కలిసి పర్యవేక్షించి, పలు సూచనలు, సలహాలు చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. డ్రైనేజీ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా బంగారమ్మ తోట వద్ద.. 2 వీధుల్లో మౌలిక సదుపాయాలు లేవంటూ మంత్రి దృష్టికి తీసుకొచ్చిన స్థానికప్రజలు. ఆయా సమస్యలను విని, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని, కాలనీ వాసులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆయా కాలనీల్లో తక్షణమే విద్యుత్, త్రాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.



# మంత్రి వర్గ విస్తరణలో.. కోట్లకు చోటు..!?

- జిల్లాకు ప్రభావితం చేసే కుటుంబ సేవలు అవసరం..!
- పార్టీ విశ్లేషణలో వెల్లడి ..!
- ఆ దిశగా పునారోచనలో అధిష్టానం..?

**త్వరలో కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణకు శ్రీకారం చుట్టబోతున్న విషయం తెలిసిందే. రాష్టంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది కాలం పైబడడంతో రాష్టంలోని పలు చోట్ల ప్రాతినిధ్యం వహించే మంత్రుల పనితీరుపై వస్తున్న వైపల్యాలను మూటకట్టుకున్న వారి స్థానాలల్లో కొత్త వారికి అవకాశం కల్పించి కూటమి పార్టీల మనుగడను దెబ్బతిన్న కూడదనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా అధిష్టానం పునరాలోచనలో ఉన్నట్లు సర్వత్రా వ్యక్తం అవుతోంది.**



**కోడుమూరు, జులై 29, ప్రభాతవార్త ః**

కూటమి పార్టీల పరిశీలకుల విశ్లేషణల ఆధారంగా తప్పని సరిగా మంత్రులకు ఉద్వాసన పలికేయో చనలో తెలుస్తోంది. దీంతో వారి స్థానంలో పలువురిని కొత్తగా మంత్రి వర్గంలో చోటు కల్పించే అవకాశాలు న్నాయని కూడా జోరుగా ప్రచారం సాగుతున్న విషయం విదితమే. ఇదే విషయంపై సోషల్ మాధ్యమాలల్లో కూడా ప్రచారం వైరల్ అవుతోంది. ఈ సారి జరిగే మంత్రి వర్గ విస్తరణలో రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబాలకు ప్రాధాన్యం కల్పిస్తే వారి ద్వారా కూటమి పార్టీల పటిష్టతకు దోహదపడుతుందనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటి వాటిని పరిగణలోకి తీసుకొని కొత్త వారిని మంత్రి వర్గంలో చోటు కల్పించే అవకాశాలు న్నాయి. ఇదే జరిగితే ముందుగా దేశ రాజకీయాలల్లో మచ్చలేని నేతగా ఎదిగిన మహానేత మాజీ దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి కుటుంబాన్ని గుర్తించుకోవాల్సిందే.ఆ కుటుం బానికి కూటమి ప్రభుత్వం ఏర్పాటు ప్రారంభంలో చేపట్టిన మంత్రి వర్గంలోనే చోటు కల్పించాల్సి ఉంది. ఆ పొరపాటును మళ్లీ చేయకూడదనే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే మలివిడత మంత్రి వర్గ విస్తరణలో డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డికి మంత్రి వర్గంలోకి తీసుకునే అవకాశాలు న్నాయని కోడుమూరులో ఉన్న కోట్ల కుటుంబంతో సన్నిహిత సంబంధం ఉన్న వర్గీయులు ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు. ఆ కుటుంబానికి అధికారమున్నా లేకున్నా ప్రతి పక్షంలో ఉన్న రోజుల్లో కూడా అధికార పక్షానికి దీటుగా ఉంటూ రాజకీయ ఒత్తిడిలను ఎదుర్కొని పార్టీ శ్రేయస్సును కాపాడుకో వడంతో పాటు కోట్ల కుటుంబాన్ని నమ్ముకున్న క్యాడర్‌కు అండగా ఉండి వారికి నేనున్నానని .. భరోసా ఇస్తూ ... ఇక్కడ వారందరికీ పెద్దన్నగా పిలువబడు తున్నారు. ఇలా దశాబ్దాల కాలం నుంచి దేశ రాజకీయాలతో పాటు రాష్ట్ర,జిల్లా రాజకీయాలల్లో ప్రభావితం చూపే కుటుంబాన్ని కేవలం ఒక ప్రాంతానికే పరిమితం చేస్తే భవిష్యత్ రాజకీయాలపై ప్రభావం చూపే పరిస్థితులు న్నాయన్న ఆలోచనలో పునరాలో చనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆ దిశగా కూటమి పార్టీల అధిష్టాన నేతలు మంత్రి వర్గంలో కోట్ల కుటుంబానికి ప్రాధన్యత కల్పించే అవకాశాలున్నాయని టీడీపీలో ఉండే సినియర్ నేతలు ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మంత్రి వర్గ విస్తరణలో కోట్లకు అవకాశం కల్పిస్తే గత ఏడాది కాలం పాటు ఆ కుటుంబానికి ఎడబాటుతో ఉన్న ఆయా ప్రాంతాల పార్టీ శ్రేణులకు, అనుచర వర్గాలు ఊపిరి పోసుకోనున్నాయి.

# శ్రీశైలం జలాశయంకు.. భారీగా పెరిగిన వరద నీరు..!

**7 గేట్లతో దిగువ సాగర్‌కు నీటి తరలింపు**



**శ్రీశైలంప్రాజెక్టు,జులై29,ప్రభాతవార్త**

శ్రీశైలం జలాశయంకు భారీగా వరద నీటి ప్రవాహ వేగం ఊపందుకుంది.దీనితో డ్యాం ఇంజనీర్లు రెడియల్ క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచి దిగువ సాగర్‌కు నీటిని తరలించడం జరుగుతుంది.నాగార్జునుడి చెంతకు ఉప్పొంగుతూ బిరబిరా సాగిపోతుంది.శ్రీశైలం డ్యాంకు ఉన్న 12 రెడియల్ క్రస్ట్‌గేట్ల కాగా వాటిలో 7 రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి ఒకోక్క గేటు 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి దిగువ సాగర్‌కు స్పిల్ వే గుండా 1,90,099 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.క్రస్ట్‌గేట్ల నుండి రివ్వున ఎగిసిపడుతూ ముందుకు దూసుకుపోతుంది. జలదారలతో కదం త్రోక్కుతూ మంచు జల్లులతో పర్యాట కులను పలకరిస్తుంది.గంగమ్మ చిరుజల్లుల పలకరింపు లతో శ్రీశైలం డ్యాం వద్ద సందర్శకులు సందడి చేస్తున్నారు.కొండకోనల నడుమ కృష్ణమ్మ పరుగులిడుతూ శ్రీశైలం రిజర్వయర్ వద్దకు చేరుకుంటుంది.ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం 882.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్ద్యం 203.8907 టియంసిలుగా ఉంది. ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల క్రస్ట్‌గేట్ల నుండి 1,19,064 క్యూసెక్కుల నీరు,విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 27,395 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 1,22,326 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 30,397 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా ఎడమగట్టు విధ్యుత్ కే ంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.

# బిజెపిని బలోపేతం చేయడమే ధ్యేయం..!

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్**



**కర్నూలు విద్య, జూలై 29, ప్రభాతవార్తః**

రాష్ట్రంలో బిజెపి బలోపేతమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పర్యటనలో ఆయన పాల్గొని నగరంలోని స్టేడియం వద్ద వాకర్స్‌తో ఛాయ్ పే చర్చ నిర్వహించారు. స్థానికులు మాధవ్‌తో కలిసి టీ తాగుతూ అనేక సమస్యలు ఆయన దృష్టికి తెచ్చారు. దేశ ప్రధానమ oత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యం లో దేశంలోని అన్ని సమస్యలు పరిష్కారం అవుతా యని ఆయన తెలిపారు. చిన్న సమస్యలే పెద్ద యుద్దానికి దారితీస్తాయని అదేవిధంగా చిన్నమార్పు లతో పెద్ద విజయాలు సాధిస్తామని బిజెపి బలోపే తానికి చిన్న..చిన్న మార్పులతో ఇలాంటి కార్యక్ర మాలు చేస్తున్నామని మాధవ్ తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కార్యకర్తల సమావేశంలో కామెంట్స్‌చేస్తు బిజెపి జెండా గ్రామ గ్రామాన ఎగరాలి, ప్రపంచంలో ఏవరు సాధించని ఘనత బిజెపి సాధించిందన్నారు. వాజ్‌పేయి, నరేంద్ర మోడీలు సాధారణ కుటుంబాల నుంచి వచ్చి దేశ ప్రధానులయ్యారంటే బిజెపి ఘనతే. నాలాంటి వాళ్ల రాష్ట్ర అధ్యక్షులు కావడం బిజెపిలోనే సాధ్యం. 21 రాష్ట్రాల్లో భాగస్వామ్య పార్టీలతో కలిసి బిజెపి సిఎంలు ఉన్నారు. ప్రపంచమంతా నరేంద్రమోడీని ఆదర్శంగా తీసుకుంటున్నారు. వివిధ దేశాల్లో ఉన్న భారతీయ మూలాలు ఉన్న వారు సగర్వంగా బ్రతికేలా మోడీ చేశారు. ఆర్థికంగా భారత్ 11వ స్థానంలో ఉండగా మోడీ ప్రధాని అయ్యాక నాల్గవ స్థానానికి చేరింది. భారత్ మేక్ ఇన్ ఇండియాగా మారి ఎగుమతిస్థాయికి చేరింది. గత ప్రభుత్వం పంచాయితీ నిధులు దారి మల్లించిందని కూటమి ప్రభుత్వం వచ్చాక నేరుగా పంచాయితీలకు నిధులు వస్తున్నాయి. రాయలసీమ డిక్లరేషన్ అమలుచేస్తామని, శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం హైకోర్టు కర్నూలు ఏర్పాటు చేయాల్సింది. రాయలసీమపై ప్రత్యేక అలోచన చేయడాలని బిజెపి కోరింది. రాయలసీమ సాగునీటిప్రాజెక్టులు, పరిశ్రమలు కూటమి ప్రభుత్వం మాత్రమే చేయగలదు. తుంగభద్ర ఎల్ఎల్‌సి నుండి లక్షా యాభై వేల ఎకరా లకు సాగునీరు అందాల్సి ఉండగా 70వేల ఎకరాలకు మాత్రమే నీరు అందుతుంది. అరాచక పాలనకు చరమగీతం పాడి కూటమిని గెలిపించారు. టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే పార్థసారధి, బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణలు పాల్గొన్నారు.



# రికార్డుస్థాయిలో.. హుండీ ఆదాయం

- రూ.5.46 కోట్ల నెల ఆదాయం
- బ్యాంకు ఖాతాలో జమ చేసిన అధికారులు

**మంత్రాలయం, జూలై29, ప్రభాతవార్త;**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ హుండీ నగదు 35 రోజులకు లెక్కించినట్లు పేర్కొన్నారు. జూలై నెలకు గానూ ఈ హుండీ నగదును భక్తులు కానుకల రూపంలో సమర్పించారన్నారు. రూ. 5,46,06,555 ఆదాయం వచ్చిందన్నారు. ఇందులో బంగారం 127 గ్రాములు, వెండి 1820 గ్రాములు వచ్చిందన్నారు. ఈ నగదును శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేశామన్నారు.



# పగిడ్యాల మండలంలో పిచ్చికుక్కల స్వైరవిహారం..!

**: భయం గుప్పిట్లో కాలం వెల్లదీస్తున్న ప్రజాసమూహం**
**: కూతురును కాపాడబోయి కుక్కకాటుకు గురైన తల్లి**
**: నిత్యం పిచ్చికుక్కలకాటుకు గురవుతున్న పసిపిల్లలు**



**పగిడ్యాల, జూలై 29,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలో పిచ్చికుక్కల దాడులు చేయడం దినదినానికి పెరిగిపోతు న్నాయి. పిచి ్చకుక్కల భారినపడి పిసిపిల్లలు సహితం గాయాలపాలవుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో భయం గుప్పిట్లో పెట్టుకుని ఆయా గ్రామాల ప్రజలు కాలం వెళ్లదీస్తు న్నారు. పిచ్చికుక్కల భారిన పడకుండా తమ కూతురును కాపాడబోయి తల్లి పిచ్చికుక్క గాయాలకు గురికాగా అదే విధంగా తండ్రి, కొడుకును ఒకే రోజు పిచ్చికుక్క గాయపరిచిన సంఘటనలు ప్రజలను భయాందోళ నకు గురిచేస్తున్నాయి. ఆంజనేయ నగర్ గ్రామములో 3వతరగతి చదువుతున్న రవ్యప్రియను నడుము కింద్రి బాగంలో పిచ్చికుక్కగాయపరిచింది. అదేగ్రామానికి చెందిన గొడుకు మౌనిక కూతురు రీతిక మీదకు పిచ్చికుక్క గాయపరిచేందుకు రావడంతో కూతురును కాపాడేందుకు తల్లికుక్కకాటుకు గురైంది. మౌనిక చేతికి కంటికి సమీపంలో కుక్కగాయ పరిచింది. అదేవిధంగా బీరవోలు గ్రామానికి చెందిన రంగమ్మ, దేవమ్మ, చిన్నారి సుప్రియ..

• వివరాలు 2లో

# సంక్షేమ పథకాలు అంధించడమే టిడిపి లక్ష్యం..!

**ఆస్పరి, జూలై 29, ప్రభాతవార్త :**
ప్రజలకు సంక్షేమ పథకాలు అంధించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వాల్మీకి ఫౌండేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో మాజ ఎంపిపి రత్నమ్మ, సొసైటి మాజీ డైరెక్టర్ కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్తానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.



అనంతరం డాక్టర్. ఆంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టిడిపితోనే సాధ్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సి.ఎం.చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నాడన్నారు. 2024 ఎన్నికల్లో ఆస్పరి మండలంలో టిడిపికి మెజార్టీ వచ్చిందన్నారు. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త నాయకులకు అనుగుణంగా పని చేయాల్సి ఉందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఏకైక నాయకుడు చంద్రబాబు అని, తండ్రి అడుగుజాడల్లో తనయుడు నారా లోకేష్ తనదైన శైలిలో అభివృద్ధికి బాటలు వేస్తున్నాడని తెలిపారు. టిడిపిలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. క్రమశిక్షణకు మారు పేరుగా టిడిపి అని గుర్తు చేశారు. గ్రామలు మరింత అభివృద్ధి చెందాలంటే కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. అభివృద్ధి, ప్రజల కష్టాలు తెలుసుకొని వాటిని పరిష్కారించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇన్‌చార్జ్ వైకుంఠం శివప్రసాద్, మండల కన్వీనర్ పరమారెడ్డి, వెంకటేశ్వరచౌదరి, సొసైటి మాజి చైర్మన్ నానెపాటి చౌదరి, మాజీ మండల కన్వీనర్లు వెంకటేశ్వర్లు, తిమ్మన్న, శ్రీనివాసగౌడు, ఎంపిటిసి నరసప్ప, మాజీ సర్పంచ్ వరదరాజులు, కురువ కార్పోరేషన్ డైరెక్టర్ ఉదయకుమార్, జనసేన మండల కన్వీనర్ అరవిందు, గోవింద్, .జీవనకుమార్, రఘుయాదవ్, సంజన్న, మల్లికార్జున, సుదర్శన్, చంద్రశేఖర్, వీరేష్, ప్రకాష్, మహానంది పాల్గొన్నారు.

## అర్హులైన వీఆర్వోలను రెగ్యులరైజేషన్ చేయాలి

**– వీఆర్వో–2 సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్‌కుమార్**

**దేవనకొండ, జూలై29, ప్రభాతవార్త :**
ఉమ్మడి జిల్లాలో గ్రేడ్–2 గ్రామ రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి శివరాముడిని మంగళవారం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడంఎట్ వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు ఆనంద్‌కుమార్, ట్రెజరర్ దర్గాలు కలిశరు. ముందుగా పరిపాలనాధికారి శివరాముడికి



పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే చాలామంది వీఆర్వోలు రెగ్యులైజేషన్ లేక చాలీచాలని జీతాలతో సతమతమవుతూ కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం రూ.15 వేల జీతంతో కుటుంబాన్ని పోషించడం భారంగా మారిందన్నారు. అయితే ప్రభుత్వం షరతులతో కూడిన నిబంధ ప్రకారం ఒక సంవత్సరంపాటు గడువు ఇస్తూ సీసీఎల్ వారు సర్వే ట్రెనింగ్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 15 మంది వీఆర్వోలు ఉత్తీర్ణత సాధించారని, వీరికి రెగ్యులరేషన్ చేసి పే స్కేల్ అమలు అయ్యేలా చూడాలన్నారు. అలాగే గతంలో తాత్కాలిక నిబంధన ప్రకారం 21 మంది వీఆర్వోలకు షరతులతో కూడిన రెగ్యులేషన్ చేయడమైనదన్నారు. అయితే వారికి కూడా పూర్తిస్థాయిలో రెగ్యులేషన్ చేసి పే స్కేల్ అందేలా చూడాలని ఏటకు విన్నవించారు. స్పందించిన పరిపాలనాధికారి తక్షణ కర్తవ్యంగా నియమ, నిబంధనల ప్రకారం ఉత్తీర్ణత పొంది అర్హులైన వీఆర్వోలను రెగ్యులేషన్ చేసి వారికి అందాల్సిన ప్రభుత్వ స్కేల్ అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయనకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## క్యాన్సర్వ్యాధితో మృతి చెందిన పగడం నాగేంద్రకు నేతలు సంతాపం

**: రాజకీయపార్టీలకు అతీతంగా బాధితుడి కుటుంబానికి ఆర్థికసహాయం**

**పగిడ్యాల, జూలై 29, ప్రభాతవార్త :**
పగిడ్యాల ఎస్సీకాలనీకి చెందిన పగడం నాగేంద్ర (45) క్యాన్సర్ వ్యాధితో మంగళవారం మృతి చెందారు. ఇటీవల క్యాన్సర్ వ్యాధిబారినపడిన పగడం నాగేంద్ర కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందారు. ఆసుపత్రి నుండి రెండు రోజుల క్రితం డిచార్స్‌అయ్యారు. మంగళవారం తెల్లవారు





ఝూమున అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం 108లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అన్ని పరీక్షలు నిర్వహించి చికిత్స చేస్తున్న నేపథ్యంలో నాగేంద్ర మృతి చెందారు. సమాచారం తెలియడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఎస్సీకాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. నాగేంద్ర మృతి చెందిన సమాచారం అందడంతో ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య, పగిడ్యాల సింగిల్‌విండో అధ్యక్షుడు బొగ్గుల దామోదరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరెడ్డి, టిడిపి నాయకులు ఓగిలి శ్రీనివాసులు, పగడం శేఖర్, నాగేంద్ర భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలు వేసిన నివాళ్ళుఅర్పించారు. అదేవిధంగా రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, గంగిరెడ్డి చిట్టిరెడ్డి సందర్శించి పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. నాగేంద్ర మృతిసంతాపంతో పాటు కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య రూ. 5000లు, సింగిల్ విండో అధ్యక్షుడు దామోదరెడ్డి రూ. 3000లు, ఒగిలి శ్రీనివాసులు రూ. 2000లు, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ రమాదేవి, గంగారెడ్డిగారి చిట్టిరెడ్డి రూ. 5000లు ఆర్థిక సహాయం అందించారు. బాదిత కుటుంబానికి తమ తోచిన సహాయక సహకారాలు అందిస్తామనీ నాయకులు బరోసా ఇచ్చారు. చివరి సారిగా పగడం నాగేంద్రకు కన్నీటి పలికారు. కుటుంబసభ్యులు, బందుమిత్రు, సన్నిహితులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**గడివేముల, జూలై29, ప్రభాతవార్త :**
నాగుల పంచమిని పురస్కరించుకుని గడివేముల మండలవ్యాప్తంగా నాగుల దేవాలయాల వద్ద భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. పంచమిరోజు శివునికి రుద్రాభిషేకం నిర్వహించడంతో పాటు నాగదోషం ఉన్న వారు నాగులకు పాలు పోయడం, రాహువు దోషం ఉన్న వారు నాగులను పూజిస్తే దోషం నివారణ అవు తుందని భక్తుల నమ్మకం. ముఖ్యంగా నాగులచవితి, పంచమి



రోజు నాగులకు అభిషేకం చేసి అలంకరించి పాలుపోసి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ. భక్తులు అధిక సంఖ్యలో నాగుల కట్ట వద్దకు విచ్చేసి నాగుల విగ్రహాలకు పూజలు చేశారు. స్త్రీలు ఈ రోజున ఉపవాసం ఉండి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేసి నాగుల విగ్రహాలకు, పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే నాగులపంచమి నోములు ఉన్నవారు అర్చకుల వారి మంత్రోచ్ఛరణ నడుమ గౌరీదేవి, వినాయకుడిని పసుపుతో ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజ చేసి పసుపు, కుంకుమ, పూలు, నైవేద్యం సమర్పించి నోముకోవడం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గృహాలను త్వరితగతిన నిర్మించుకోవాలి

**– హౌసింగ్ డీఈ లాల్ కృష్ణయ్య**

**మంత్రాలయం, జూలై29, ప్రభాతవార్త :**
మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మించుకోవాలని హౌసింగ్ డీఈ లాల్‌కృష్ణయ్య, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సురేష్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని మాధవరం గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించారు.



ప్రభుత్వం గృహాలను మంజూరు చేసి ఐదు సంవత్సరాలు పూర్తి అయినా కూడా లబ్ధిదారులు గృహాలను నిర్మించుకోకపోవడం దారుణమన్నారు. గృహాలను నిర్మించుకోవడానికి ప్రభుత్వం మొదటగా అడ్వాన్స్ బిల్లులు మంజూరు చేసిందన్నారు. అయితే లబ్ధిదారులు నిర్లక్ష్యంగా ఉండడంతో ఇప్పుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 168 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున నోటీసులు అందజేశామన్నారు. గృహ నిర్మాణాలు ప్రారంభించకపోతే ప్రభుత్వం మంజూరు చేసిన అడ్వాన్స్ బిల్లులను ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలన్నారు. కావునా ఇప్పటికైనా లబ్ధిదారులు గృహ నిర్మాణాలను ప్రారంభించాలన్నారు. వీరి వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్‌కుమార్ ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకే తొలి అడుగు

**తుగ్గలి, జూలై29, ప్రభాతవార్త :**



ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన సంధర్భంగా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకొని పరిష్కారించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని టిడిపి నియోజకవర్గం పరిశీలకుడు తలారి నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని పగిడిరాయి ,కొత్తూరు గ్రామంలో స్తానిక టిడిపి నాయకులు శ్రీరాములు, చక్రపాణి,ప్రభాకర్‌రెడ్డి లతో కలిసి ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివిస్తూ కరపత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాను సారం కింది స్థాయి నాయకుల నుంచి సి.ఎం.స్థాయి వరకు ప్రతి నాయకుడు ప్రతి ప్రజానిధి క్షత్రస్థాయిలో పర్యటించి కూటమి ప్రభుత్వం అంధించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకునేందుకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తతెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదల అభ్యున్నతి కోసం పి–4 కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో మద్దికెర మండల కన్వీనర్ ధనుంజయ, ఉప్పర్లపపల్లి సొసైటి చైర్మన్ అప్పవేణు, డైరెక్టర్ భీమలింగప్పచౌదరి, ఈశ్వర్‌రెడ్డిచ, మజీ ఎంఇపి కొమ్ము వెంకటేష్, మిద్దె వెంకటేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, మనోహర్‌చౌదరి, వెంకటస్వామి, మిద్దె రవి, బలన్న, లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నందవరంలో కమలం పార్టీ జోష్

**నందవరం, జూలై 29, ప్రభాతవార్తః**
దేశాయ్ నేట్‌వర్కు అధ్యక్షుడు, బ్రహ్మణ సామాజిక వర్గానికిచెందిన దేశాయ్ గురురాజరావు, దేశాయ్ రాఘవేంద్రరావులు సుమారు 500మంది కార్యకర్తలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో భారతీయ పార్టీ తీర్థం



మంగళవారం కర్నూలు మౌర్య ఇన్ హాల్ నందు పుచ్చుకున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో సామాజికంగా ఉన్న గురురాజరావు తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ గెలుపుకోసం పనిచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు కూటమి ప్రభుత్వంలో కొనసాగారు.అనంతరం కూటమి ప్రభుత్వంలో ఉన్నకొందరు నాయకత్వం నచ్చక టిడిపికి రాజీనామా చేశారు. అనంతరం బిజెపి నాయకులతో సంప్రదింపులతో జరిపి ఈరోజు నందవరంలో కమలం పార్టీకి జోష్ తెప్పించారు. ఎమ్మిగనూరు లలితాజైన్ వార్డు కౌన్సిలర్ దయాసాగర్, బిజెపి పూలచింత రాజశేఖర్‌స్వామి, గవ్వల నారాయణ, నాగలదిన్నె భీమేష్, మాచాపురం శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, కల్లెల శివ, దానియేలు, వంకగడ్డ సుభాన్, అబ్దుల్ గనీ కోటేకల్ చంద్ర, జెపి స్వామి, శ్రీరంగ చాకలి హనుమంతు, మహిళలు, యువతీ యువకులు బిజెపి అభిమానులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ లలితమ్మ ఆధ్వర్యంలో కర్నూలుకు తరలివెళ్ళిన బిజెపి నాయకులు

**ఆదోని, జులై 29, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా పివికె మాధవ్ ఎన్నికైన తరువాత మొదటి సారి కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా



ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ఆదేశాల మేరకు 35వ వార్డు అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ మరియు ఆదోని సౌత్ జోన్ బిజెపి అధ్యక్షుడు మహబూబ్ భాషా నాయకత్వములో పది వాహనాలలో వందమంది పైగా నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్ళడం జరిగింది.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ మా నమ్మకం అభిమానముతో మా అమరావతి నగర్ వార్డు నుండే కాకుండా మా పక్క వార్డు ప్రజలు కదలి వచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సౌత్ నుండి బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉషారాణి,ఉపాధ్యక్షుడు పూల రఘు, రమేష్ ఆచారి, వడ్డే శేఖర్, పరుశురాం, శ్రీనివాస్, చరణ్ మొదలైన వారు పాల్గొన్నారు.

## రైతులు ఈ కేవైసి, ఎంపీసీఐ లింక్ చేసుకోండి-ఏఓ స్వాతి

**వెలుగోడు, జూలై29, ప్రభాతవార్త :**
ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబందిచి రైతులు ఈ కేవైసీ,తమ బ్యాంక్ ఖాతాకు ఎంపీసీఐ లింక్ చేసుకోవాలని వ్యవసాధికారిణి స్వాతి అన్నారు. మంగళవారం మండలంలోని మాధవరం, మోతుకూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి



రైతు పంట నమోదు చేసుకోవాలని, అలాగే కౌలురైతు గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా కౌలు కార్డు తీసుకోవాలన్నారు. రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలని, మొక్కజొన్న, మినుము పంటలకు జూలై31వ తేదితో చివరి గడువు అని తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవ లబ్దిదారులకు బ్యాంక్ యందు ఖాతాకు ఎన్‌పీసీఐ లింక్ లేని లబ్దిదారులకు జాబితా అయా అర్ఎస్‌కే యందు ఉంచడం జరిగిదని పేరు ఉన్న రైతులు వెంటనే లింక్ చేసుకోవాలన్నారు.

## డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి

**నందికొట్కూరు,జూలై 29,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి పొలంలో తొలిసారిగా నానో యూరియాతో డ్రోన్ ద్వారా పిచికారి చేశారు. మంగళవారం జరిగిన ఈఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పి.షేక్షావలి మాట్లాడుతు నానో యూరియా ద్వారా పిచికారి చేయడం వలన నత్రజని 16శాతం ఉంటుందని, ఇది డైరెక్టుగా



స్టోమోటా ద్వారా మొక్క పీల్చుకుంటుందని, స్ప్రే చేసిన ప్రతి పార్టికల్ వినియోగించుకోవడం వలన నానో ద్వారా వచ్చే నత్రజని మొత్తం వేస్టేజ్ లేకుండా మొక్కలు ఉపయోగించుకుంటాయన్నారు. ఇది పెరుగుదలకు మరియు మొక్కలు శాకీభవనానికి ఎక్కువ ఉపయోగపడుతంది, రైతులు యూరియా గ్రానుల్స్ రూపంలో కంటే నానో రూపంలో వాడడం ఉత్తమము అని ఏవో తెలిపారు. అనంతరం మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు యూరియా మరియు డిఏపి వంటి ఘన ఎరువుల కొరత కొనసాగుతున్నందున నానో యూరియా మరియునానో డిఏపిలను రైతులు ప్రత్యామ్నాయంగా పరిగణించాలన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నానో ఎరువులను సబ్సీడీలకు అంధిస్తోందని కావున ఇక్కడ కూడా రైతులు నానో యూరియా, నానో డిఏపిని వాడుకొంటే ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అక్రమణకు గురికాకుండా స్మశానాన్ని కాపాడండి

**పాములపాడు రూరల్, జూలై 29, ప్రభాతవార్తః**
పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామంలో ఎస్సీల స్మశానవాటిక అక్రమణకు గురికాకుండా కాపాడాలని తహశీల్దార్ సుభద్రమ్మను జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు కోరారు. మంగళవారం ఎ ర్రగూడరు గ్రామ దళితులతో కలిసి తహశీల్దార్‌కు వినతిపత్రం



అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనం.602, 603లో దళిత స్మశాన వాటికను గ్రామానికి చెందిన కొంతమంది అక్రమించుకున్నట్లు ఆయన అన్నారు.రెవిన్యూ అధికారులు వాటిని గుర్తించి స్మశానవాటికకు కొలతలు వేసి ఎస్సీలకు అప్పజెప్పాలన్నారు. గ్రామానికి దళితులు పుల్లయ్య,రాజన్న, నాగన్న, ఎన్ పుల్లయ్య, సుశీలమ్మ పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లు..!

**: పట్టించుకోని కూటమి నాయకులు : హాస్టల్ ను పరిశీలించిన వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు**

**పెద్దకడబూరు, జూలై 29, ప్రభాతవార్త :**
మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి స్టూడెంట్ యూనియన్ నాయకులు హాస్టల్ల బాట పట్టారు మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు బీసీ హాస్టల్ ను విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్ జిల్లా జనరల్ సెక్రెటరీ నాగేంద్ర ఉపాధ్యక్షులు పూజారి రాజు మబ్బు రమేష్ లు తనిఖీ



చేశారు హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి పిల్లలకు ప్రభుత్వము కల్పిస్తున్న సౌకర్యాలు నీటి, గదులు వసతి కాస్మోటిక్ చార్జీలు విద్యా కిట్లు మెనూ తదితర వాటి గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు సందర్భంగా వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు వారు మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లు సమస్యల వలయంలో ఉన్నాయని చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత సంక్షేమ హాస్టల్ ను పట్టించుకునే నాథుడే కరువయ్యారని విద్యార్థులకు కూటమి ప్రభుత్వము కనీస సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు హాస్టల్లో విద్యార్థులకు కనీసం తాగడానికి మంచినీళ్లు కూడా సక్రమంగా అందించలేని దుస్థితి నెలకొందని పిల్లలు బట్టలు ఉతుక్కోవడానికి స్నానాలు చేయడానికి అవస్థలు పడుతున్నారన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న నేటికీ విద్యార్థులకు దుప్పట్లు నోట్ పుస్తకాలు ట్రంకు పెట్టెలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్కూల్ బ్యాగులు నెల రోజులకే చినిగిపోయాయని వాటిని కుట్టుకొని స్కూల్ కి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని దీనికి కారణం నాణ్యతలేని బ్యాగులను పిల్లలకు అందించడమేనన్నారు హాస్టల్ వార్డెన్ కూడా వారానికి రెండుసార్లు మాత్రమే విధులకు హాజరవుతున్నారని విద్యార్థుల సమస్యలను తక్షణే పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు ఆగస్టు 1న హాస్టల్ విద్యార్థుల సమస్యలపై జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి సంఘం నాయకులు ప్రవీణ్ దస్తగిరి సుభాన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం ప్రవేటు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై29, ప్రబాతవార్త :**
శ్రీశైలక్షేత్రంలో ప్రవేటు జీప్ డ్రైర్లు,ఆటో డ్రైవర్లు మరియు యజమానులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం మంగళవారంనాడు శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పేక్టర్ జి.ప్రసాదరావు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా



పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశైలంకు వచ్చే భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని అన్నారు.అదే విదంగా దేవస్థానం యొక్క ప్రతిష్టతకు,ప్రాముఖ్యతకు భంగం కలిగించరాదని తెలిపారు.అదే విదంగా సిఐ మాట్లాడుతూ వాహనాలకు సంబందించిన రికార్డులు అన్ని ఉండాలని తెలిపారు. డ్రైవింగ్ చేస్తు సెల్‌పోన్‌లో మాట్లాడరాదని,రహదారి నియమ నిబందనలు పాటించాలని పేర్కన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**– సీపీఎం నాయకుల డిమాండ్**

**ఆలూరు, జూలై29, ప్రభావతార్త;**
ఆలూరు మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, బాలికల, మోడల్ స్కూళ్లలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు సీపీఎం పార్టీ బృందం



పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలల్లోని సౌకర్యాలు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తరగతి గదులు, ఉపాధ్యాయుల కొరత, మంచినీటి సమస్య, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, బుక్స్ తదితర అంశాలను పాఠశాలల విద్యార్థులను, హెచ్‌ఎంలు, టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఆలూరు ప్రభుత్వ బాలుర స్కూల్‌లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందన్నారు. 24 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ఏడు మంది మాత్రమే ఉన్నారన్నారు. తాగునీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బోరు నీరు తాగి అనారోగ్యానికి గురవుతున్నారు. మోడల్ స్కూల్‌లో పెండింగ్‌లో ఉన్న అదనపు గదులను పూర్తి చేయాలని, చెడిపోయిన వాటర్ ప్లాంట్‌ను బాగు చేయించాలన్నారు. బాలికల హైస్కూల్‌లో త్రీఫేస్ విద్యుత్ లేనందు వల్ల కరెంట్ వైర్లు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 6వ తరగతి విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు వెంటనే ఇవ్వాలన్నారు. అనంతరం సమస్యలపై ఎంఈఓ కోమలాదేవికి వినతి పత్రం అందించారు. సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సీపీఎం ఆలూరు ప్రాంతీయ నాయకులు కృష్ణ, మైన, విఠల్, సోమశేఖర్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు

**బనగానపల్లె రూరల్, జూలై 29, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలం లోని కైప గ్రామం నందు బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి ఆదేశాల మేరకు, దిశ (మహిళ)పోలీస్ స్టేషన్ సిఐ గౌతమి, నందివర్గం పోలీస్ స్టేషన్ ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య మరియు గ్రామ పెద్దలు, గ్రామంలోని ప్రజలకు మంగళవారం అవగాహన



సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే చిన్నపిల్లలు మరియు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఆన్లైన్ మోసాలు, రోడ్డు యాక్సిడెంట్లు వంటి వాటిపై అవగాహన కల్పించి వాటిని నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ప్రజలకు తెలియజేయడం జరిగినది.కార్యక్రమం లో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## నానో యూరియా మీద రైతులకు అవగాహన సదస్సు

**ఎమ్మిగనూరు, జూలై 29, ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు మండల పరిధిలోని పార్లపల్లి. రాళ్ళదొడ్డి గ్రామలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ నిర్వహించారు. ముఖ్యంగా రైతులకు వ్యవసాయ సలహాలు సూచనలు పాటు రైతులు ఎక్కువగా యూరియా వాడకూడదని అవసరము మేరకే యూరియా వాడాలి, మామూలు



యూరియా బదులు నానో యూరియా స్ప్రే చేయడము వల్ల 100 ఎఫెక్ట్,(సమర్థవంతంగా) పంటలు వినియోగం ఉంచుకుంటామన్నారు. మామూలు యూరియా వాడడం వల్ల దాదాపుగా 50 వేస్టేజ్ అవుతుంది, రసం పీల్చే పురుగులకు నీలం పసుపు రంగు, తెలుపు రంగు. జిగురు అట్టలు. మరియు గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షకు బుట్టలు ఎకరాకు 20 నుంచి 30 పెట్టుకోవాలి పురుగుల వృద్ధికి తగ్గించుకొని మరియు పంట దిగుబడిని పెంచుకోవచ్చున్నారు.ఏఈఓలు నరసింహుడు, వినోద్, రసూల్ , విఏఏ రమేష్, రాజేష్. రైతులు పాల్గొన్నారు.

## కింద కూర్చుని నిరసన తెలిసన తెలిపిన టిడిపి మహిళా కౌన్సులర్లు

**: మావార్డుపై నిర్లక్ష్యము తగదు : ఉన్నది అరునెలల సమయమే : యుద్ధప్రాతిపదికన పనులు మంజూరు చేయాలి**

**నంద్యాల, జూలై 29, ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల మున్సిపల్ సర్వసభ్య సమావేశము తెలుగు దేశంమహిళాకౌన్సులర్ల నిరసనతో రసా భసాగా మారింది. మంగళవారము నంద్యాల మున్సిపలన సమావేశము చైర్మన్ మాబున్నీసా అద్యక్షతన ఉదయం 11గంటలకు నిర్వహించారు సభలో అజెండాను చదివి వినిపిస్తుండగా పలువరు కౌన్సులర్లు అభ్యంతారాఉల వ్యక్తం చేశారు. అందులో



బాగంగ వార్డుల్లో వీది కుక్కలు బెడద అధికమైందని వాటిని నిర్మూలించాలకౌన్సులర్లు సభ దృష్టికి తెచ్చారు. అనంతరము 21 వార్డు కౌన్సుర్ల(తెలుగ దేశం) చెరువు శ్రీదేవి మాట్లాడుతూ తాను ఎన్నికల సమయంలం ప్రజల చేత ఎన్నుకోబడ్డారు కాని 4సంవత్సరాల అరు మాసాలు గడిచింది. నేటికి నా వార్డులో ఒక్క పైసా సని జరుగలేదని ఎందుకు ఇంత వివక్ష అంటు ప్రశ్నించారు.అలాగే రాష్టంలో వైసిపి పాలన పోయి మా ప్రభుత్వం వచ్చిన కూడా ఇంత వివక్ష ఎందుకని ప్రశ్నించారు. ఇక మా పదవికి కాలం మిగిలింది కేవలము 6 మాసాలు మాత్రమేఅందుకే నావార్డులో యుద్ద ప్రీతి పదికన పనులు మొదలు పెట్టాలని అలా చేస్తామని సభలో ప్రకటనజారీ చేసేంత వరకు కింద కూర్చుంటాని తన చాంబరు వదలి నేలపై కూర్చుకున్నారు.అనంతరం అదే బాటలో 27 వార్డు కౌన్సు లరు జైనాబి కూడా చేశారు. తన వార్డులో పనులు అరకొరగా చేస్తున్నా వాటిని పూర్తిగా నిర్లక్ష్యము చేస్తున్నారని వాటిని పూర్తి చేయాలని ప్రకటన జారీ చేయాలంటు కింద కూర్చుని నిరసనర తెలిపారు. ఇలా పసథలో తెలుగు దేశం సభ్యులు నిరసన మద్య సభ రసాబసాగా మారింది.

## డ్రైనేజి కాలువ పూడిపోయి రోడ్డుపై ప్రవహిస్తున్నమురుగునీరు

**– చినుకు పడితేచాలు రోడ్డు చిత్తడితో కాలనీవాసుల ఇక్కట్లు**

**– డ్రైనేజీకాలువలోని మట్టిని తొలగించాలి – సిపిఎం మండల కన్వీనర్**

**పగిడ్యాల, జూలై 29,ప్రభాతవార్త :**
పగిడ్యాల ఎస్సీకాలనీలో రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి కాలువలలో మట్టితో పూడుకపోయి రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుంది. దీనికి తోటు చినుకు పడితేచాలు రోడ్డు చిత్తడిగా మారడంతో కాలనీవాసులతోపాటు మోడల్ ప్రేమరీ స్కూల్ (స్పెషల్)కు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.



మంగళవారం సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్ , నాయకురాలు గంధం ఉశేనమ్మ, ఎస్సీకాలనీ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి కాలువలు ఏర్పాటు చేశారు. అయితే అందులో మట్టితోనిండిపోవడంతో వర్షనీరు రోడ్డుపై ప్రవహిస్తుండటంతోపాటు పాఠశాల ముఖద్వారం వద్ద నిల్వవుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలోకి వెళ్లేందుకు సతమతమైపోతున్నారు. వర్షాకాలంలో వర్షనీరు నిల్వవుండటంతో కుంటలా తలపిస్తుందనీ, దీనివల్ల దోమలు, ఈగల బెడదతో ఆనారోగ్యాలకు గురవుతున్నారనీ, కావున సంబంధితాధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలోవుంచుకుని రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి కాలువల సమస్యను పరిష్కరించాలనీ మండల సిపిఎం కన్వీనర్ పక్కీర్‌సాహెబ్, గంధం ఉశేనమ్మ కోరారు. సమస్యను పరిష్కరించనిచో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామనీ వారు హెచ్చరించారు. శ్రీనివాసులు, చిట్టెమ్మ, సువర్ణమ్మ, లక్ష్మిదేవి, పాల్గొన్నారు. .

## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత - డిఆర్వో హైమావతి

**మహానంది, జూలై 29, ప్రభాతవార్తః**
వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని డిఆర్వో హైమావతి అన్నారు. మంగళారం ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా మహానందిలో విద్యార్థులతో కలిసి అటవీశాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిమ్మాపురం మోడల్ స్కూల్‌నందు మొక్కలు నాటారు. అడవులను రక్షించుకుంటే కలిగే లాభాలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు



పెద్దపులి గురించి వివరించారు. అంతకుముందు పెద్ద పులి గురించి మరియు అడవులను ఎలా రక్షించుకోవాలో అనే వాటిపై ఏఎస్ఏ రైటింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఇంచార్జీ రేంజర్ అధికారి నజీర్ ఝా చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్య క్రమంలో ఏఎస్ఓ రామకృష్ణ, నాగేంద్ర, ఏఎఫ్ఓ బిఓలు రాణా ప్రతాప్, శ్రీనివాసులు, శంకరీ బాయి, బలరాముడు, సోషల్ ఫారెస్టు బాషా తదితరులు పాల్గొన్నారు.

